క్లుప్తంగా

వట్లూరులో భూముల రీ సర్వే ప్రారంభం



వట్లూరులో వట్లూరులో భూముల రీ సర్వే నిర్వహిస్తున్న సర్వేయర్లు

పెదపాడు : రైతులు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని మండల సర్వేయర్ కోదండ రామ్ సూచించారు. పెదపాడు మండలం వట్లూరులో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. కోదండరామ్ ఆధ్వర్యంలో సర్వేను నిర్వహించారు. రైతులు తమ భూమి సరిహద్దులను, రికార్డులు చూపి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వోలు రాంబాబు, రవికుమార్ పాల్గొన్నారు.

కబడ్డీలో సత్తాచాటిన నర్సింగ్ విద్యార్థి



విద్యార్థి లక్ష్మీనరసింహను అభినందిస్తున్న యాజమాన్యం

పెదవేగి : యూనివర్సిటీ స్థాయి కబడ్డీ పోటీలకు దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థి కె.లక్ష్మీనరసింహ ఎంపికైనట్టు కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ పి.జాకబ్ తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరి ఇ.త్రిమూర్తి నేతృత్వంలో రాజమహేంద్రవరం జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో ఈ నెల రెండో తేదీన నిర్వహించిన కబడ్డీ పోటీల్లో నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మీనరసింహ ఎంపికయ్యాడని పేర్కొన్నారు. ఈ క్రీడలు ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు కాకినాడ జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల్లో నిర్వహిస్తారని తెలిపారు. లక్ష్మీనరసింహను ప్రిన్సిపాల్ జి.దేవి, కె.అశోక్, విద్యార్థులు సిబ్బంది అభినందనలు తెలిపారని వివరించారు.

కోళ్ల వ్యర్థాల వ్యాన్ సీజ్



పెదపాడు పోలీసులు స్వాధీనం చేసుకున్న కోళ్ల వ్యర్థాల వ్యాన్

పెదపాడు : నిషేధిత కోళ్ల వ్యర్థాల వ్యాన్‌ను పెదపాడు పోలీసులు సీజ్ చేశారు. పెదపాడు మండలం నాయుడుగూడెం వైపుకు కోళ్ల వ్యర్థాలు తరలిస్తోన్న వ్యానును గ్రామ శివారు మంగళిపేట వద్ద సీజ్ చేసి వ్యర్థాలను ధ్వంసం చేశారు. వాహన డ్రైవర్, వాహన యజమాని, చేపల చెరువు యజమాని, కోళ్ల వ్యర్థాల యజమానిపైనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై చల్లాకృష్ణ తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



కైకరం హైస్కూల్లో పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థులు

ఉంగుటూరు: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్తాయని కై కరం హెచ్ఎం జి.ప్రసాదరావు అన్నారు. ఈనెల 14 బాలల దినోత్సవం సందర్భంగా కైకరం హైస్కూల్లో విద్యార్థులకు గన్నీ బ్యాగు, 2కె రన్, లెమన్ స్పూన్, ఫ్రాగ్‌జంప్, బుక్‌పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 14న బహుమతుల ప్రదానం చేస్తామని హెచ్ఎం తెలిపారు.

బహుభాషా నైపుణ్యాలు పెంపొందించాలి



భాషా నైపుణ్యాలను సాధించడంలో మెలకువలను నేర్పుతున్న హెచ్ఎం పాండురంగారావు

భీమడోలు: బాలబాలికల్లో బహుభాషా నైపుణ్యాలు పెంపొందించడం ద్వారా సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని పలువురు వక్తలు పేర్కొన్నారు. భీమడోలు మండల వ్యాప్తంగా భారతీయ భాషా ఉత్సవ్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గుండుగొలను నెం.1 ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పాశం పాండురంగారావు మాట్లాడారు. భాషా నైపుణ్యాలను సాధించడంలో చిన్నారులకు మెలకువలను నేర్పారు. మరాఠీ ప్రార్థనా గీతాన్ని వినిపించారు. నైతిక విలువలపై అవగాహన కల్పించారు. సాహిత్యానికి ఎంతో సేవ లందించిన సుబ్రహ్మణ్య భారతిని స్మరించుకున్నారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీచర్లుపాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్ర ఫలితమే నేటి సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: ప్రతి పక్షనేతగా నాడు క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఫలితమే నేడు అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ప్రజా సంకల్ప యాత్రకు ఆరు వసంతాలు పూర్తయిన సందర్భంగా బువ్వనపల్లిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వాసుబాబు మాట్లాడారు. ప్రజా సంకల్పయాత్ర లాంటి చారిత్రక ఘట్టంలో తామంతా భాగస్వాములు అయినందుకు గర్వపడుతున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రజలకు తానున్నానంటూ ధైర్యం చెబుతూ జనంతో కలిసి 3,600 కిమీ మేర పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు ముఖ్యమంత్రిగా చేస్తోన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ప్రజలకిచ్చిన హామీలను కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నారని వివరించారు. అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే వాసుబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఉపసర్పంచ్ వెల్లంకి నరేష్, బూసాల బాలాజీ, అల్లుమోలు గంగారావు, అలుమోలు అంతర్వేది, అల్లుమోలు యేసు, గుమ్మల్ల యేసు, షేక్ రాంతుల్లా, కోడూరి మణి, గొట్టుముక్కల విశ్వనాధరాజు, గంధం సుభాష్, వలపు జగదీష్, పసుపులేటి గణపతి తదితరులున్నారు.



భీమడోలు : వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ భవానీ రంగ, పార్టీ మండల కన్వీనర్ సత్యశ్రీనివాస్ తదితరులు

మాటతప్పని మడమతిప్పని నేత జగన్

భీమడోలు: మాట తప్పని మడమ తిప్పని నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పలువురు వక్తలు కొనియాడారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి ఆరేళ్లు గడిచిన నేపథ్యంలో సోమవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆదేశాల మేరకు పార్టీ ఆధ్వర్యంలో మండల శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. భీమడోలులోని దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, పార్టీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్‌లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. టీడీపీ హయాంలో ప్రభుత్వ విధానాలతో విసుగు చెందిన ప్రజలకు భరోసా కల్పించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రను ప్రారంభించారని వారు గుర్తుచేశారు. దేశ చరిత్రలో 3700 కిలోమీటర్ల దూరం సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు, ఇబ్బందులు తెలుసుకున్నారని తెలిపారు. ఆ సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రతి ఒక్కరి గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందుతోన్న జగనన్న మరో 30 ఏళ్ల పాటు సీఎంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, ఎంపీటీసీ ఆల్తి గోపి, పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, సొసైటీ డైరెక్టర్ సవలం నాని, నాయకులు సుతాపల్లి ప్రసాద్, అంబటి నాగేంద్ర ప్రసాద్,పున్నం గోపి, రామిశెట్టి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉంగుటూరు : నారాయణపురంలో రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మంగారావు

జగనన్న భరోసాకు ఆరేళ్లు

ఉంగుటూరు: జగనన్న ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉంగుటూరు మండలంలో దివంగత నేత రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నారాయణపురంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పైడి అరుణకుమార్, ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు, ఆరవెల్లి మహలక్ష్మి, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఉంగుటూరులో రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, పార్టీ వీవర్స్ జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, నాయకులు రంగు వెంకటేశ్వరరావు, బావన సూరిబాబు, కొల్లి నాగు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం



వేగివాడలో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆయన వేగివాడ పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకెళ్లారు. పేదలందరికీ మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సీఎం జగన్ అమలు చేస్తోన్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియడారు. అర్హత ఉండి పథకాలు అందని వారుంటే పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని సూచించారు. తొలుత గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేగివాడ ఎంపీటీసీ నివాసం నుంచి జగనన్న కాలనీ వరకు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, ముండూరు సొసైటీ చైర్ పర్సన్ చెరుకూరి ప్రసాదరావు, ఎంపీటీసీ కొనకళ్ల లక్ష్మీశ్రీనివాస్, పాకలపాటి ఫిలిప్, నిట్టా వెంకటేశ్వరరావు, వీరమల్లు శ్రీను, గోగు ప్రసాద్, కొలుసు వెంకటేశ్వరరావు, దాసరి చిట్టియ్య, గోరింకల శ్రీనివాసరావు, తమ్మిట ప్రసాదరావు, తాకంకి పెద్దిరాజు, పాల కొండయ్య, చిన తిరుపతి దేవస్థాన కమిటీ మెంబర్ ముస్సె శ్రీను, పంది జగన్, తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంపీడీఓ జి.రాజ్‌మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసు



ఫిర్యాదు చేస్తున్న నాయకులు

దెందులూరు: దెందులూరు గ్రామ పంచాయతీ నిధులు రూ.1,09,36,044 దుర్వినియోగం కేసు ఏసీబీ పరిధిలోకి వెళ్లిందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా ఏసుబాబు, దెందులూరు ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి సోమవారం తెలిపారు. ఈ నిధుల దుర్వినియోగాన్ని డీపీఓ విచారణ చేసి నిర్ధారించారని, కలెక్టర్‌కు నివేదిక అందించారని చెప్పారు. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చి నెల రోజులు కావస్తున్నా ఎటువంటి చర్యలూ తీసుకోలేదని వివరించారు. ఈ నేపథ్యంలో జగనన్నకు చెబుదాం 1902లో ఫిర్యాదు చేయగా, సమస్యను ఏసీబీ కార్యాలయానికి పంపిస్తున్నామని, 48 గంటల్లో సమాధానం వస్తుందని అధికారులు చెప్పారని ఏసుబాబు, శ్యామలాదేవి వెల్లడించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

దెందులూరు: జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. సోమవారం వేగివాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఏపీడబ్ల్యూజె దెందులూరు నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి వంశీ కుమార్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. థాంక్యూ సీఎం సర్.. ఎమ్మెల్యే థాంక్యూ సర్ అంటూ పాత్రికేయులు నినాదాలు చేశారు. సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని పాత్రికేయులు ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం మాట ఇస్తే ఖచ్చితంగా అమలు చేస్తారని, క్యాబినేట్‌లో తీర్మానం చేసి పాత్రికేయుల పట్ల ఉన్న ఆయన నిబద్ధతను చాటుకున్నారని చెప్పారు. త్వరితగతిన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు పూర్తి సహయసహకారాలు అందిస్తామని అన్నారు. గౌరవాధ్యక్షుడు శేఖర్, కార్యదర్శి సూరిబాబు, పాత్రికేయులు దుర్గారావు, నరేష్, సుధీర్, రవి, వినోద్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మెట్లపల్లి సూరిబాబు, నాయకులు తాతా సత్యనారాయణ, మేకా సత్యనారాయణ, ఎంపీపీ తాతా రమ్యశ్రీ, సొసైటీ చైర్మన్ చిలుకూరి ప్రసాదరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, ఎంపీటీసీ పాకలపాటి ఫిలిప్, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.



వేగివాడలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జర్నలిస్టులు

రైతు ఉత్పత్తిదారుల సంఘం సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వైకేపీ ఏపీఓ పద్మావతి

ఉంగుటూరు: రసాయనిక ఎరువులు వాడకుండా ఉత్పత్తులు చేస్తే లాభదాయకంగా ఉంటుందని వైకేపీ ఏపీఓ పద్మావతి అన్నారు. సోమవారం ఆమె ఉంగుటూరులో రైతు ఉత్పత్తిదార్లు సంఘం డైరెక్టర్లు సమావేశం నిర్వహించారు. సంస్థ విధి విధానాలు వివరించారు. డ్వాక్రా సంఘాలు వలే ఉత్పత్తిదార్లు మహిళా రైతులను చైతన్యవంతులుగా మలచాలని సూచించారు. సమావేశంలో సీపీ లక్ష్మి, భార్గవి తదితరలు మాట్లాడారు.

904 దరఖాస్తుల స్వీకరణ

దెందులూరు: నియోజకవర్గంలో శని, ఆదివారాల్లో నిర్వహించే ప్రత్యేక ఎన్నికల క్యాంపెయిన్‌లో 904 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ నియోజకవర్గం నాలుగు మండలాల్లోని 239 పోలింగ్ బూత్‌ల్లో ఫారం-6కు 631, ఫారం-7కు 198, ఫారం-8కు 75 మొత్తం 904 దరఖాస్తులు వచ్చాయని వివరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వెస్ట్రన్ మరుగుదొడ్లు



జాలిపూడి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఉపయోగిస్తున్న వెస్ట్రన్ మరుగుదొడ్డి



గుడివాకలంక ఎంపీయూపీ పాఠశాలలో కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లు

ఏలూరు రూరల్ : ఐదేళ్ల క్రితం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల పిల్లలు ఆరుబయటే మూత్ర విసర్జన చేసేవారు. కాలకృత్యాల కోసం శివారు ప్రాంతాలకు లేదా పంటచేల గట్లువైపు పరుగులు తీసేవారు. ఉన్నత పాఠశాల బాలికలు పరిస్థితి మరింత ఘోరంగా ఉండేది. ఇంటర్‌బెల్ కొట్టగానే ఇంటికి పరిగెత్తేవారు. కాలకృత్యాలు తీర్చుకుని మళ్లీ బడికి వచ్చేవారు. నాడు పాఠశాల పిల్లలకు కాలకృత్యాలు తీర్చుకోవడం దినదిన గండంగా ఉండేది. చదువుపై దృష్టి నిలపలేక ఆందోళనకు గురయ్యేవారు. నేడు ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పల్లెల్లోని మండల పరిషత్, జెడ్పీ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా వెస్టన్ బాత్ రూమ్‌లు దర్శనమిస్తున్నాయి. ఫలితంగా పిల్లలు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ బడివైపు అడుగులు వేస్తున్నారు. చదువుపై దృష్టి నిలుపుతున్నారు. ఏళ్ల తరబడి విద్యార్థులు ఎదుర్కొన్న దుస్థితికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఫుల్ స్టాప్ పెట్టింది. సీఎం జగన్ నాడు - నేడు పథకం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని ఆదేశించడం పిల్లలకు వరంగా మారింది. మండల పరిషత్ అధికారులు ఏలూరు రూరల్ గ్రామాలైన శ్రీపర్రు, మాదేపల్లి, చాటపర్రు, గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక జెడ్పీ పాఠశాలలతో పాటు 15 మండల పరిషత్ పాఠశాలల్లో సుమారు రూ.నాలుగు కోట్లతో మరుగుదొడ్లు, సురక్షిత తాగునీరు ప్లాంట్స్, ప్రహరీ, అదనపు తరగతి గదులు నిర్మించారు. ఈ అభివృద్ధి పనులపై తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం జగనన్నతోనే సామాజిక సాధికారత



మాట్లాడుతున్న మేయర్ నూర్జహాన్

ఏలూరు టౌన్: ప్రజా సంకల్ప పాదయాత్రకు ఆరేళ్లు పూర్తయ్యాయని, నాడు టీడీపీ చీకటి పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు నాడు ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఏలూరు శనివారపుపేట సారథి కళ్యాణమండపంలో ఏలూరు నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, పార్టీ ముఖ్యనేతలు, గృహసారథులు, జేసీఎస్ ప్రతినిధులతో సోమవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ పేద వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న పథకాలు అర్హులకు చేరేలా పార్టీ నేతలు, గృహసారథులు శ్రద్ధ వహించాలని కోరారు. సామాజిక సాధికారతలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ వారిలో చైతన్యాన్ని తీసుకొచ్చేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు ఉన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి చకచకా



సీతంపేటలో నిర్మించిన నాలుగున్నర కిలో మీటర్ల రోడ్డు



కొమిరేపల్లిలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన శిలఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, వైఎసార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని (ఫైల్)


- సీతంపేట, కొమిరేపల్లి గ్రామాల్లో రోడ్ల నిర్మాణం
- ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

దెందులూరు: రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్లుగా అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తెలియజేయాలని నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం సత్ఫలితాలిస్తోంది. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సీతంపేట గ్రామంలో ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లినప్పుడు దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యంలేక హైవే నుంచి కొమిరేపల్లికి రావడానికి ఇబ్బందులు పడుతున్నామని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కిలోమీటరున్నర రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి రూ.83 లక్షలు మంజూరు చేయించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నానితో ఇటీవల రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయించారు. శ్రీరామవరం నుంచి సీతంపేట రోడ్డు సౌకర్యం లేకపోవడంతో సీతంపేట రోడ్డు మీదుగా వెళ్లే రెండు గ్రామాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు గమనించిన ఎమ్మెల్యే రూ.కోటి 47 లక్షలతో నాలుగున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మించారు. సీతంపేట దళితుల వీధిలో రూ.5.50 లక్షలతో సురక్షితమైన తాగునీరందించేందుకు ఆర్‌ఓ ప్లాంటును ఏర్పాటు చేయించారు.



సీతంపేట దళితుల వీధిలో ఏర్పాటుచేసిన ఆర్‌ఓ ప్లాంటు

అందరికీ మేలు



సీతంపేట, కొమిరేపల్లి గ్రామాల్లో ఆర్‌ఓ ప్లాంటు, రెండు రోడ్డు నిర్మాణాల ద్వారా రెండు మండలాల్లో 10 గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, వాహనదారులకు శాశ్వతంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మేలు చేశారు. సీతంపేట దళితుల వీధిలో దళితులందరికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఆర్‌ఓ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయించడం ఆనందంగా ఉంది.

– కనకరాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, సీతంపేట

ఎమ్మెల్యే, సీఎంలకు రుణపడి ఉంటాం



సీతంపేట, కొమిరేపల్లి గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, ఆర్‌ఓ ప్లాంటు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గ్రామ పంచాయితీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సీతంపేట, కొమిరేపల్లి గ్రామాల్లో ఈ రెండు రోడ్లపై ప్రయాణించే ఎనిమిది గ్రామాల ప్రజలు సీఎం, ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం.

– పరసా లక్ష్మీ సుజాత, గ్రామ సర్పంచ్, సీతంపేట

నేడు ఏలూరుకు సీపీఎం బస్సు యాత్ర

ఏలూరు (టూటౌన్): సీపీఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ఈనెల 7న ఏలూరుకు రానున్నట్టు సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ తెలిపారు. స్థానిక పవరుపేటలోని సీపీఎం కార్యాలయంలో నగర కమిటీ సమావేశం బి.సోమయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కిషోర్ మాట్లాడుతూ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో బస్సు యాత్ర మంగళవారం సాయంత్రం ఏలూరు వస్తుందని, సాయంత్రం నాలుగు గంటలకు కంద్రిగగూడెం పంచాయతీ ఆఫీస్ నుంచి తంగెళ్లమూడి వంతెన, ఆదివారపు పేట, గస్‌బజార్, పవరుపేట రైల్వే స్టేషన్ మీదుగా ఆర్‌ఆర్‌పేట పార్కు వరకు ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు. అనంతరం అక్కడ బహిరంగ సభ ఉంటుందని వివరించారు.